ప్రజాశక్తి
ఆదివారం 3 సెప్టెంబర్ 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా





# నీరుగారిన స్వచ్ఛ సంకల్పం

- నిరుపయోగంగా చెత్త సంపద కేంద్రాలు
- పారిశుధ్య కార్మికులుగా క్లాప్ మిత్రాలు!
- షెడ్ల వద్ద మౌలిక వసతుల లేమి




**ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి**

"క్లీన్ ఆంధ్రప్రదేశ్ మా లక్ష్యం, గ్రామ పంచాయతీల్లో ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరిస్తున్నాం" అని ఏడాది క్రితం ప్రభుత్వం చెప్పిన మాటలు నీటిమూటలయ్యాయి. కృష్ణాజిల్లా వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో ఈ కార్యక్రమం అమలవుతోందని జిల్లా అధికారులు చెబుతున్న మాటలను క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు వాస్తవాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన జగనన్న స్వచ్ఛ సంకల్పం లక్ష్యం ఆచరణలో నీరుగారుతోంది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి క్లాప్ మిత్రాల వేతనాలు నిలిచిపోవడం, మౌలిక వసతులు సమకూరకపోవడంతో జిల్లాలో ఈ పరిస్థితి నెలకొంది.

కోడూరు మండలంలో లింగారెడ్డిపాలెం, పోటుమీద, జయపురం, మాచవరం, రామకృష్ణాపురం, వి.కొత్తపాలెం ఆరు పంచాయతీల్లోనూ చెత్త సేకరణ జరగడం లేదు. అవనిగడ్డ పంచాయతీలో క్లాప్‌మిత్రాలు సేకరించిన చెత్త డంపింగ్ యార్డుకు తరలిపోతోంది. గతంలో పనిచేసిన మొవ్వ, పెదపారుపూడి గ్రామ పంచాయతీల్లోని సంపద కేంద్రాలు మూతపడ్డాయి. జివో నంబర్ 680 ప్రకారం కేంద్ర ప్రభుత్వ గ్రాంటు రూ.6 వేలు, రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటు రూ.4 వేలు కలిపి రూ.10 వేలు ఇవ్వాలని అడిగినందుకు కృత్తివెన్ను మండలం పాండ్రాక గ్రామ పంచాయతీలో ఆరుగురు క్లాప్ మిత్రాలను పంచాయతీ పాలకవర్గం తొలగించింది. సంపద కేంద్రాన్ని మూతవేసింది. తోట్లవల్లూరులో సంపద తయారీ కేంద్రాన్ని ఆరేళ్ల క్రితం కృష్ణానది ఒడ్డున నిర్మించారు. గత ప్రభుత్వ హయాంలో వేసిన తాటాకు కప్పును తొలగించి ఏడాదిన్నర క్రితం రేకుల షెడ్‌గా మార్చారు. అది ఇప్పటికీ నిరుపయోగంగానే దర్శనమిస్తోంది. దీంతో గ్రామంలో సేకరించిన చెత్తను కృష్ణా కరకట్టపైన వేస్తున్నారు. జిల్లాలో 491 గ్రామ పంచాయతీలకుగానూ 472కుపైగా (మిగతా 6లో)

# యూరియా కొరత లేదు : కలెక్టర్

**ప్రజాశక్తి - విజయవాడ :** రైతులకు ఎటువంటి కొరత లేకుండా అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 16,775 టన్నులు యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో వరి, పత్తి, మిరప, మొక్కజొన్న పంటలకు ప్రస్తుతం రైతులు ఎరువులను వినియోగిస్తున్నారని తెలిపారు. జిల్లాలో లక్షా 17వేల 108 హెక్టార్ల పంట సాగు విస్తీర్ణంలో ప్రస్తుతం 84,457 హెక్టార్లలో సాగు జరిగిందని తెలిపారు. నెల రోజుల్లో మిగిలిన సాగు విస్తీర్ణంలో రైతులు పంట సాగు అంచనా వేసినట్లు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం హోల్ సెల్ డీలర్ల వద్ద 2858 టన్నులు, రిటైల్ డీలర్ల వద్ద 9405 టన్నులు, పిఎసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు) వద్ద 2193 టన్నులు, రైతు భరోసా కేంద్రాలలో 2319 టన్నులు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు రైతులు తమ పంట పోలాలకు 77,740 టన్నుల యూరియాను వినియోగించుకున్నారని, ఈనెలలో రైతులకు 5,338 టన్నులు అవసరం కాగా, 16,775 టన్నులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తెలంగాణా గవర్నర్‌కు ఘన స్వాగతం

**ప్రజాశక్తి - గన్నవరం :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ శనివారం ఉదయం గన్నవరం విమానాశ్రయానికి వచ్చారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నీరుకొండలో ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆమె చెన్నై నుంచి విమానంలో గన్నవరం విమానాశ్రయానికి వచ్చారు. ఆమెకు కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయ డైరెక్టర్ ఎం.ఎల్.కె.రెడ్డి, ప్రోటోకాల్ ఎడి విజయ్ కుమార్ ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం ఆమె రోడ్డు మార్గంలో నీరుకొండ బయలుదేరి వెళ్లారు.




తెలంగాణ గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్





గుడివాడ నెహ్రూచౌక్‌లో కారును ధ్వంసం చేస్తున్న వైపిపి శ్రేణులు; బాహాబాహీకి దిగిన ఆ పార్టీ కార్యకర్తలు; దాడిలో ధ్వంసమైన కారు




## గుడివాడ వైసిపిలో విబేధాలు

### ఎంపి బాలశౌరి సమక్షంలోనే బాహాబాహీ

వార్త మెయిన్‌లో




నిరసన దీక్షలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు

# కార్మికుల సమస్యలపై ఉద్యమం ఉధృతం

- సిఐటియు నేతలు సిహెచ్.బాబూరావు, కాశీనాథ్ హెచ్చరిక
- ధర్నా చౌక్‌లో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల నిరసన దీక్ష

**ప్రజాశక్తి-విజయవాడ :** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు ) నగర్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా చౌక్‌లో నిరసన దీక్ష జరిగింది. నగరపాలక సంస్థ పరిధిలోని మూడు సర్కిళ్లలో పని చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. "ఆప్కాస్ వద్దు...పర్మినెంట్ ముద్దు అని, వేతనాలు పెంచాలని, హెల్త్ అలవెన్స్ మంజూరు చేయాలని నినాదాలు చేశారు. యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ విఎంసిలో పని చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తారని హెచ్చరించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం, విఎంసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రాణాలను ఫణంగా పెట్టి కార్మికులు పనులు చేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చేసిన సిఫారసులను సైతం అమలు చేయడం లేదన్నారు. ఇంజనీరింగ్ వాటర్ అండ్ డ్రైనేజీ కార్మికులు నగర ప్రజలకు మంచినీటిని సరఫరా చేస్తున్నారని, కానీ (మిగతా 6లో)

# అయ్యో...రైతన్నా !!

వీక్షణం

ఉమ్మడి కృష్ణాజిల్లాలో వర్షాభావ పరిస్థితులు రైతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కాల్వలపై ఎక్కువగా ఆధారపడే పంటలకు సాగునీరు కొరతగా ఉండగా, మెట్ట సాగుకు వర్షాలు అనుకూలించకపోవడంతో లక్షలాది ఎకరాల్లో ఇంకా వరి నాట్లు వేయలేదు. ఎన్‌టిఆర్ జిల్లాలో ఈ ఏడాది ఆగస్టు వరకు సాధారణ వర్షపాతం 381 మిల్లీ మీటర్లు కాగా, ఇప్పటి వరకు 385.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. 1.1 శాతం అదనంగా వర్షపాతం నమోదైనా ఒకేసారి భారీ వర్షాలు పడి ఆగిపోవడం, మధ్యలో రెండు మూడు వారాల వరకు కురవకపోవడం (డ్రై స్పెల్) వంటి పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సాగుకు పెద్దగా ఉపయోగకరంగా లేకపోయింది. సాగర్ కాల్వల ద్వారా నీరు రాకపోవడం వల్ల కూడా సాగు విస్తీర్ణం తగ్గింది. ముఖ్యంగా ఎన్‌టిఆర్‌జిల్లాలో ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. వరి, పత్తి, మొక్కజొన్న, చెరకు, పప్పుధాన్యాల పంటల సాగు ఆశాజనకంగా లేదు. అధికారిక లెక్కల ప్రకారమే...2023 ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 2,53,621 ఎకరాలు కాగా, ఇప్పటి వరకు 1,37,198 ఎకరాల్లోనే పంటలు వేశారు. దీనిలో వరి సాగును పరిశీలిస్తే... 1,24,914 ఎకరాలలో వరి నాట్లు వేయాల్సి ఉండగా, 49,429 ఎకరాల్లో మాత్రమే వేశారు. పత్తి 1,05,277 ఎకరాలకుగాను 70,780 ఎకరాల్లో, మొక్కజొన్న 8,266 ఎకరాలకుగాను 6,366 ఎకరాల్లో, పెసలు 8,206 ఎకరాలకుగాను 7,311 ఎకరాల్లో, కందులు 2,187 ఎకరాలకుగాను 718 ఎకరాల్లో, మినుములు 3,202 ఎకరాలకుగాను 1,823 ఎకరాల్లో, చెరకు 1,423 ఎకరాలకుగాను 621 ఎకరాల్లో, నువ్వులు 27 ఎకరాలకుగాను 140 ఎకరాల్లో, ఆముదం 5 ఎకరాలకుగాను 10 ఎకరాల్లో సాగు చేపట్టారు. వేరుశనగ 91 ఎకరాలు, జొన్నలు 17 ఎకరాలు, సోయా 5 ఎకరాల్లో సాగు చేయాల్సి ఉండగా, అసలు వాటి సాగు చేపట్టలేదు. వేసిన పంటలకు కూడా ఈ క్రాప్ నమోదు నత్తనడకన సాగుతోంది. జిల్లాలో 267 రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికెలు) ద్వారా 1,71,783 ఎకరాల్లో పంటను ఇ-క్రాప్‌లో నమోదు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు సుమారు 50 వేల ఎకరాలలో మాత్రమే నమోదు చేశారు. 55,895 మంది కౌలు రైతులకు పంట సాగు హక్కు గుర్తింపు కార్డులు (క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డ్స్) జారీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకోగా, ఇప్పటికి 44 వేల కార్డులు మంజూరు చేశారు.

ఇక కృష్ణాజిల్లాలో పరిస్థితులను పరిశీలిస్తే... 2022-23 వార్షిక వర్షపాతం 1034 మిల్లీమీటర్లుకాగా, 2023 మే 31వ తేదీ వరకు 1160 మిల్లీ మీటర్లు కురిసింది. 12 శాతం అదనంగా వర్షపాతం నమోదైంది. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఆగస్టు ఏడో తేదీ వరకు 310.9 మిల్లీమీటర్లకుగాను ఇప్పటి వరకు 460.6 మిల్లీమీటర్లు నమోదైంది. వర్షపాతం 48 శాతం అదనంగా నమోదైంది. 2023 ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 4 లక్షల ఎకరాల్లో వరి, 15 వేల ఎకరాల్లో చెరకు, మినుము, వేరుశనగ పంటలు సాగు కావాల్సి ఉంది. అయితే 2,56,984 ఎకరాల్లో వరి, 1100 ఎకరాల్లో వేరుశనగ, 9,969 ఎకరాల్లో చెరకు సాగవుతున్నాయి. 44,766 ఎకరాల్లో ఉద్యానవన పంటలు వేశారు. 7,461 ఎకరాల్లో కూరగాయలు, 4,974 ఎకరాల్లో పసుపు, 50 ఎకరాల్లో పూలతోటలు సాగుచేస్తున్నారు. మిగిలిన విస్తీర్ణంలో పండ్ల తోటలున్నాయి. జులై, ఆగస్టుల్లో కురిసిన అధిక వర్షాలకు 1 లక్షా 29 వేల ఎకరాల్లోని పంటలు ముంపునకు గురయ్యాయి. దీంతో రైతులు మళ్లీ సాగుకు ఉపక్రమించారు. కానీ పులిచింతల ప్రాజెక్టు నుండి నీరు దిగువకు విడుదల చేయడంలేదు. పట్టిసీమ కాల్వ ద్వారా అవసరమైన మేరకు కాల్వలకు నీరు రావడంలేదు. ఇందుకు పట్టిసీమలో మోటార్లు మరమ్మతులకు గురికావడమే దీనికి కారణంగా చెబుతున్నారు. దీంతో అధికారులు వారబందీ పద్ధతిలో కాల్వలకు నీరు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాల్వల శివారు మండలాలకు నీరు అందడంలేదు. నాట్లు ఆలస్యమవుతున్నాయి. వర్షాభావం, సాగునీటి కొరత నేపథ్యంలో అధికారులు తక్షణం చర్యలకు ఉపక్రమించాల్సిన అవసరం ఉంది.

- ఎం.బి.నాథన్

## 'విద్యుత్ కోతలతో రైతులకు నష్టం'

**ప్రజాశక్తి-రెడ్డిగూడెం :** విద్యుత్ కోతలతో రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.మాధవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక అమర్ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు నిరంతరాయంగా తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరా చేయకుండా రెండు మూడు గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నారన్నారు. దీని వల్ల వరి పొలాలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు అప్పిరెడ్డి, ఉయ్యూరు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాధవరెడ్డి

## పింఛన్లు పంపిణీ

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 1847 మందికి నూతన పింఛన్లను ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవానీప్రసాద్ పాల్గొన్నారు.


పింఛన్లు అందిస్తున్న ఉదయభాను

## నేడూ విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

**ప్రజాశక్తి-విజయవాడ:** ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ జిల్లాలోని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో విద్యుత్ బిల్లులు వసూలు కేంద్రాలు యధావిధిగా పని చేస్తాయని ఎపిసిపిడిసిఎల్ విజయవాడ ఆపరేషన్ సర్కిల్ ఎస్.ఇ ఎ మురళిమోహన్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... విజయవాడ నగరంతో పాటు ఉమ్మడి కృష్ణాజిల్లాలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చునని, ఈ సదవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని కోరారు.

## రేపు నందిగామ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక

**ప్రజాశక్తి-నందిగామ:** ఈ నెల 4వ తేదీన నందిగామ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక జరుగుతుందని నందిగామ మున్సిపల్ కమిషనర్ డా.ఎస్.జయరామ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు స్పెషల్ మీటింగ్ ఏర్పాటుకు ఎన్నికల కమిషనర్ సర్క్యులర్ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. సదరు సాధారణ ఖాళీని భర్తీ చేయటానికి ఎన్నికలు నిర్వహించటానికి తిరువూరు ఆర్‌డిఓను స్పెషల్ ఆఫీసర్‌ను జిల్లా కలెక్టరు, ఎన్నికల అదికారి ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.

## స్వర్ణకారులకు అండగా ఉంటాం : శ్రీరామ్

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని శివాలయం వీధిలో స్వర్ణకార సంఘం ప్రెసిడెంట్ కర్రి చిన్న ఆహ్వానం మేరకు వారి షాపును శనివారం మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా స్వర్ణకారుల సంఘ సభ్యులతో మాట్లాడి వారి కష్ట సుఖాలు తెలుసుకుని రానున్న రోజులలో స్వర్ణకారులకు అన్ని విధాలుగా అండగా ఉండి, సహాయ సహకారాలు అందించి స్వర్ణకారుల కష్టాలు తీరుస్తామని వారికి హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కోటగిరి సుధాకర్, రచ్చా శ్రీను, గిరి, దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిటాలలో సౌమ్య పర్యటన

**ప్రజాశక్తి-కంచికచర్ల:** కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో శనివారం రాత్రి టిడిపి ఆధ్వర్యంలో బాబు షఉ్యరిటీ -భవిష్యత్కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ని గెలిపిస్తేనే యువత భవిష్యత్తుకు షఉ్యరిటీ ఉంటుందన్నారు. టిడిపి మినీ మ్యానిఫెస్టో కర పత్రాలు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పరిటాల భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ మాగంటి బాబు, మాజీ ఎంపిటిసి మాగంటి పుల్లారావు, నాయకులు గణపనేని సాంబశివరావు, నెమలిపురి గాంధీ, శివకుమార్ పాల్గొన్నారు.

# ఖైదీల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్యశిబిరం


ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**ప్రజాశక్తి-విజయవాడ:** ఖైదీల ఆరోగ్యాన్ని పరిరక్షించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు జిల్లా కారాగారంలో ప్రత్యేక వైద్య శిభిరాన్ని నిర్వహించి వైద్య పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన మందులను అందజేస్తున్నట్లు జిల్లా కారాగార పర్యవేక్షకులు హంసపాల్ తెలిపారు. జిల్లా కారాగారంలో ఖైదీల కొరకు రెండు రోజులపాటు నిర్వహించిన ప్రత్యేక వైద్య శిభిరాన్ని కారాగార పర్యవేక్షకులు హంసపాల్ శనివారం పర్యక్షించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కారాగారంలో ఖైదీల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రెండు రోజుల పాటు ఖైదీలకు హెచ్ఐవి, టిబి, సిఫిలిస్, హెపటైటిస్ బి, సి, రక్తపోటు, మధుమేహం, దంత, కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ వైద్యులతో పాటు ప్రముఖ వైద్యనిపుణుల సహకారంతో ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి సూచనల మేరకు అవసరమైన మందులు, కళ్ళజోళ్ళను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ డా. కోటేశ్వరి, నాకో ప్రతినిధులు డా. రాజేంద్ర ప్రసాద్, డా. భారతి, అడిషనల్ డైరెక్టర్ నవీన్ కుమార్, డిపియం ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నంలో...

## హరికృష్ణ జయంతి

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** కొండపల్లి స్టేషన్ సెంటర్‌లో మాజీ రాజ్యసభ సభ్యులు నందమూరి హరికృష్ణ 67వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చుట్టుకుదురు శ్రీనివాసరావు, కౌన్సిలర్స్ కరిమికొండ లక్ష్మీ, మైల సైదులు, చుట్టుకుదురు వాసు, పులి దాసు, మిక్కిలి విజయ్ కుమార్, మెళ్ళంపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.


మైలవరంలో...

## 'సివిల్ ఇంజినీరింగ్‌తో ఉపాధి అవకాశాలు'

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** సివిల్ ఇంజనీరింగ్‌ను కోర్సుగా ఎంచుకున్న విద్యార్థులకు దేశ, విదేశాలలో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని అదిత్రి హౌసింగ్ ప్రయివేట్ లిమిటెడ్ సీనియర్ జనరల్ మేనేజర్ మహస్త్రంద్ర నానా సాహెబ్ అన్నారు. నగరంలోని ముత్తవరపు వెంకటేశ్వరరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ' సివిల్ ఇంజనీరింగ్‌లో ఉపాధి అవకాశాలు ' అనే అంశంపై శనివారం సదస్సు జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు తప్పకుండా వస్తాయన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు కన్‌స్ట్రక్షన్ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఈరంగం నిత్యం ఉపాధి అవకాశాలను పుష్కలంగా అందిస్తుందన్నారు. ఎల్.ఎన్. కన్‌స్ట్రక్షన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఆటో క్యాడ్ రివియట్ సాఫ్టువేర్ ట్రైనింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు తమ సంస్థలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని దేశ వ్యాప్తంగా తమ సంస్థ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎషెట్ డిజైనర్స్ అండ్ బిల్డింగ్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ సీఈవో డాక్టర్ సంజీవ్ అందే మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ రంగాన్ని ఎంచుకున్న వారికి ఇటీవల కాలంలో అన్ని రంగాలలోనూ ఉద్యోగ, అవకాశాలు లభిస్తున్నాయన్నారు. డిగ్రీ కోర్సు అవగానే ఉద్యోగం కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదని ఫైనలియర్‌లోనే ఉపాధి అవకాశాలు లభ్యమవుతాయని తెలిపారు. ఎంవిఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ విభాగాధిపతి డాక్టర్ పి. బాలకృష్ణ మాట్లాడుతూ నూతన సాంకేతిక నిర్మాణ రంగంలో ఉపాధి అవకాశాలు ఎలా ఉంటాయనేదానిపై తమ కళాశాల ఆధ్వర్యంలో సెమినార్‌ను నిర్వహిస్తున్నామని దేశంలోని ప్రముఖ నిర్మాణ రంగంలో ఉన్న వారంతా హాజరై తమ అనుభవాలను వివరించంతో పాటు ఉపాధి అవకాశాలు ఎలా వస్తాయో తెలియచేశారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు మాట్లాడుతూ తమ కళాశాలలో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ప్లేస్‌మెంట్ అవకాశాలను కూడా అందిస్తున్నామని తెలిపారు. ఇటువంటి వర్క్‌షాపు నిర్వహించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మార్గనిర్దేశనం కోసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ముత్తవరపు శ్రీనివాస్‌బాబు, అడ్మినిస్ట్రేటర్ ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.



## పరిశుభ్రతతో వ్యాధులు దూరం

**ప్రజాశక్తి-తిరువూరు:** వ్యాధులను నియంత్రణ చేయాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పాటించటంతో పాటు, పరిస రాలను కూడా శు భ్రంగా ఉంచుకోవాలని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వి.సాయిరాం తెలిపారు. శనివారం స్వచ్ఛ పఖ్వాడా (స్వచ్ఛ పక్షోత్సవాలు)లో భాగంగా చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, రాం ప్రదీప్, రామారావు, సాంబశివరావు, రాము పాల్గొన్నారు.

## 8న వాహనాలకు వేలం

**ప్రజాశక్తి-నందిగామ:** వీరులపాడు, కంచికచర్ల, చందర్లపాడు స్టేషన్ల పరిధిలో సీజ్ చేసిన 22 వాహనాలకు ఈ నెల 8వ తేదీన నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద వేలం పాట నిర్వహిస్తున్నట్లు నందిగామ సర్కిల్ ఇన్స్‌పెక్టరు కె.హనీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాటదారులు రూ.500 రుసుము చెల్లించి ఉదయం తొమ్మిది గంటలకు నందిగామ ఎఎంసి కార్యాలయం వద్దకు రావాలని కోరారు.



## విద్యార్థులకు ఆర్థిక సాయం

**ప్రజాశక్తి-వత్సవాయి:** పోలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతులు చదువుతున్న పది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున హైదరాబాదు ఉల్లాస్ ట్రస్ట్ వారు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శ్రీకాంత్, వినయ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కె.జ్యోతి పాల్గొన్నారు.

# పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక బేతేస్థ చర్చ్‌లో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షైక్ మోసిన్ అహ్మద్, నియోజకవర్గ నాయకులు షైక్ షౌకత్ అలీ, జగ్గయ్యపేట మండల అధ్యక్షులు తులసి బ్రహ్మం, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు తునికపాటి శివ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** స్థానిక నెహ్రూ సెంటర్‌లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, సీనియర్ నాయకురాలు తంబళ్ళపల్లి రమాదేవి ప్రారంభించారు. **ప్రజాశక్తి-తిరువూరు:** పేదలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉయ్యూరు జయప్రకాష్, పసుపులేటి పండు, రవీంద్ర, ఎల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నంలో కళ్యాణ్ యువసేన అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహనరావు, చింతల లక్ష్మీ కుమారి, పోలిశెట్టి తేజ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** బెజవాడ బెంజి సర్కిల్‌లో తూర్పు నియోజకవర్గం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో కార్మికులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. భవన నిర్మాణ కార్మికులు, రెల్లి వర్గాలతో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, నగర అధ్యక్షులు పోతిన మహేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతిరెడ్డి అనిత పాల్గొన్నారు




### చీరలు పంపిణీ

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** జనసేన నగర అధికార ప్రతినిధి, మైనార్టీ నాయకులు, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాజుద్దీన్ ఆధ్వర్యంలో నగరంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ముస్లిం మైనార్టీ మహిళలకు 13 రకాల నిత్యావసరాల సరుకులను, చీరలను పంపిణీ చేశారు. 44వ డివిజన్‌లో పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. 35, 46వ డివిజన్లలో అన్నదానం నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన మహేష్ అధ్వర్యంలో అల్పాహారం, పండ్లు పంపిణీ, రక్తదాన శిబిరాలు, అన్నదానం వంటి కార్యక్రమాలను నిర్వహించారు.


మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న గయాజుద్దీన్


బెంజిసర్కిల్ వద్ద మాట్లాడుతున్న నాదెండ్ల మనోహర్


# డ్రైనేజీల అస్తవ్యస్తతతోనే ముంపు : బుద్ధప్రసాద్

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : దివిసీమలో సకాలంలో డ్రైనేజీ పనులు పూర్తి చేయలేకపోవడం వల్లే కొద్దిపాటి వర్షాలకే పంట పొలాలు మునిగి పోయే దుస్థితి రైతులకు కల్పించిన ఎమ్మెల్యే రమేష్ బాబు ఆడ లేక మధ్యలో మూడు అన్నట్టుగా తెలుగుదేశం పార్టీ కాంట్రాక్టర్లు టెండర్లు వేశారు అనడం హాస్యాస్పదమని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ విమర్శించారు. పనులు చేయని కాంట్రాక్టర్లపై ఎందుకు కనికరం చూపుతున్నారని ప్రశ్నించారు. రైతులను నిట్టనిలుగున ముంచిన కాంట్రాక్టర్లు ఏ పార్టీ వారైనా చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనకాడుతున్నారని నిలదీశారు. చల్లపల్లి డ్రైనేజీ సబ్ డివిజన్ పరిధిలో 2022ను23 సంవత్సరానికి 6.57 కోట్ల రూపాయల విలువైన పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే అందులో దాదాపు నాలుగు కోట్ల రూపాయల విలువైన పనులు ఎమ్మెల్యే రమేష్ బాబుకు అత్యంత సన్నిహితుడైన కిలారు శ్రీనివాసరావు దక్కించుకున్నారన్నారు. 1.48 కోట్ల రూపాయల విలువైన పనులు ఇతర కాంట్రాక్టర్లు దక్కించుకు న్నారని మొత్తం 5.48 కోట్ల మొత్తానికి అగ్రిమెంట్లు జరిగాయని బుద్ధ ప్రసాద్ అన్నారు. అగ్రిమెంట్ అయిన పనుల్లో నాలుగు కోట్ల రూపాయల పనులు ఒకే వ్యక్తి దక్కించుకొని



సక్రమంగా పూర్తి చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని బుద్ధ ప్రసాద్ విమర్శించారు. అదే వ్యక్తి కి పులిగడ్డ ఆకుడెక్టు పనులు కట్టబెట్టి పూర్తి చేయలేదని దీనిపై తెలుగుదేశం పార్టీపై బురద చల్లటానికి ప్రయత్నిస్తున్న ఎమ్మెల్యే రమేష్ బాబుకు ధైర్యం ఉంటే గడచిన రెండేళ్లుగా అవనిగడ్డ నియోజకవర్గంలో జరిగిన డ్రైనేజీ పనులపై విజిలెన్స్ విచారణ జరిగేలా చూసి తన నిజాయితీని నిరూపించుకోవాలని బుద్ధ ప్రసాద్ డిమాండ్ చేశారు.

# వైఎస్ఆర్‌కు ఘన నివాళి



ఉయ్యూరులో...



అవనిగడ్డలో...

**ప్రజాశక్తి - ఉయ్యూరు** : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా పెనమలూరు నియోజకవర్గంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో శాసనసభ్యులు కొలుసు పార్థసారధి పాల్గొని రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. యనమల కుదురులో వద్దులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం సంజీవయ్య నగర్ ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పోరంకిలో జరిగిన కార్యక్రమంలో పార్థసారథితోపాటు ఎంపి వల్లభనేని బాలసౌరి, పామర్రు శాసనసభ్యులు కైలె అనిల్ కుమార్ పాల్గొని, వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : మండలంలోని అంగలూరు గ్రామంలో శనివారం సామాజిక కొత్త పెన్షన్లు అందజేశారు. గ్రామ సర్పంచ్ మేడేపల్లి రవికుమార్, ఉప సర్పంచ్ త్రిపురనేని సురేష్, పిఎసిఎస్ అధ్యక్షులు దుగ్గిరాల శేషుబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన** : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినకార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తనయుడు, యువ నాయకుడు జోగి రాజీవ్ మహానేత విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైసిపి పట్టణ శాఖ అధ్యక్షుడు బండారు మల్లికార్జునరావు, మాజీ ఎంపీపీ బొడ్డు శ్యామలాదేవి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బళ్ల గంగయ్య, వైస్ చైర్మన్ కాజా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యుడు మాదాసు బాబురావు, పిఏసిఎస్ అధ్యక్షుడు వరుదు రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే చేవేండ్రలో నిర్వహించిన కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు ఎన్ కె ఎస్ ప్రకాశరావు, ఎంపీపీ రాజులపాటి వాణి, మండల పరిషత్తు ప్రత్యేక ఆహ్వానితుడు రాజులపాటి అచ్యుతరావు పాల్గొన్నారు. అలాగే వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక జయలక్ష్మి సొసైటీలో చీరలకు పంపిణీ చేశారు. పిఏసిఎస్ అధ్యక్షుడు వరుదు రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి, మంత్రి జోగి రమేష్ కుమారుడు రాజీవ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు అనంతరం ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సెంటర్లోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి గజమాలతో నివాళు లర్పించారు. తిరిగి ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళ్లి వైద్యశాలను రోగులకు రొట్టెలు పండ్లు అందజేశారు. దివి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గోరు ముచ్చు ఉమా, పార్టీ నియోజకవర్గ అధికారులు సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, లంకమ్మ గుడి చైర్మన్ అన్నపురెడ్డి రామదాసు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆ పార్టీ నాయకులు ది డ్ల వీర రాఘవులు నరహశెట్టి శ్రీమన్నారాయణ పూలదండలు వేసి నివాళులర్పించారు. ఆది రామ్మోహన్రావు కాగితాల సుదర్శన్ రావు షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్** : పేద కుటుంబాలకు చదువు, ఆరోగ్యంతో పాటు సంక్షేమాన్ని అందించిన మహానేత వైఎస్సార్ అని పిఏసిఎస్ అధ్యక్షురాలు అల్లాడి థెరిసా కొనియాడారు. వీరవల్లి, కోడూరుపాడు, పెరికీడు, కాకులపాడు, తదితర గ్రామాల్లో రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. పెరికీడు వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి వైస్ ఎంపీపీ పండు రాణి, సర్పంచ్ జాన్ ప్రకాష్, నక్కా బాబు, తదితరులు నివాళులర్పించారు. కాకులపాడులో వైఎస్సార్ చిత్రపటానికి ఎంపీటీసీ పడకల కోటయ్య, తదితరులు నివాళులర్పించారు. కోడూరుపాడులో వైఎస్సార్ విగ్రహానికి వైస్ ఎంపీపీ చందు రమాదేవి, శ్రీనివాసరావు, గరికపాటి పుల్లయ్య, ఆళ్ల భానుశివ చందు తదితరులు నివాళులర్పించారు. వీరవల్లి వైసీపీ గ్రామకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షురాలు అల్లాడి థెరిసా, కోడెబోయిన బాబి, గూడవల్లి సుధాకర్, మోర్ల అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : స్థానిక శరత్ థియేటర్‌లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతన పింఛన్లను పంపిణీ చేశారు. మండలి హనుమంతరావు, నారాయణరెడ్డి, మున్సిపల్ కమీషనర్ వి మురళీకృష్ణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి చల్లపల్లి** : చల్లపల్లి ఎస్సీ కాలనీలో వైఎస్ఆర్ విగ్రహానికి జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైసీపీ సీనియర్ నాయకులు, లక్ష్మీపురం ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్, వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలు బొందలపాటి లక్ష్మి, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాజులపాటి శివప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ పాగోలు నాగ సీతా రామారావు (ఫణి) పాల్గొన్నారు. **ప్రజాశక్తి గూడూరు** : మండల పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైసిపి నాయ కులు పర్ణం పెదబాబు, మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూధనరావు, జడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, స్టేట్ ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ గొరిపర్తి రవికుమార్, కె డి సి సి బ్యాంక్ డైరెక్టర్ తలుపుల వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని పేషెంట్లకు మరియు వద్ధాశ్రమంలోని వద్దులకు రొట్టెలు,పండ్లు పంపిణీ చేశారు. **ప్రజాశక్తి-గన్నవరం** : గన్నవరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రామిశెట్టి అంజనీకుమారి, ఎంపీపీ అనగాని రవి, జెడ్‌పిటీసీ కో-ఆప్షన్ ఎండీ గౌసాని, వైఎస్ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, ఆర్‌వీఆర్,మండల కన్వీనర్లు పడమట సురేష్, నీలం బాలు కైలే శివకుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : మండలంలోని వీరంకులాకు వద్ద పోలీస్‌స్టేషన్ దగ్గర వైయస్ విగ్రహానికి మాజీ ఎంపీపీ సొంటి వెంకటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, పాతూరు చంద్రపాల్, పెనుమత్స రమేష్, అగ్నిహ్నర్ గ్రామ సర్పంచ్ కోట మనరాజ్, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు తదితరులు నివాళులర్పించారు. **ప్రజాశక్తి ఘంటసాల** : జననేతయనేత డాక్టర్ వైయస్సార్ అని జడ్పీటీసీ సభ్యులు తుమ్మల మురళీకృష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు అన్నారు. మండల పరిధిలోని కొడాలి గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్ర బాబు, సచివాలయాల మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి దిరిశం పిచ్చేశ్వరరావు, తెలుగురావు పాలెం, యండకుదురు సర్పంచులు రాచూరి ప్రసాద్ బాబు, ముళ్ళపూడి పట్టాభి రామారావు, కొడాలి, కొత్తపల్లి, లంకపల్లి, ఘంటసాల పిఏసిఎస్ చైర్ పర్సన్లు పరుచూరి రామకృష్ణ, తాతినేని వెంకట కృష్ణారావు, గల్లా గిరీష్, వేమూరి రత్నశేఖర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెదపారుపూడి** : మండల కేంద్రమైన పెదపారుపూడి చెరువు గట్టు సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపీపీ గోగం సురేష్, వైసిపి సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు తుమ్మల కోటేశ్వరరావు, బాలు, నాగరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : మండలంలోని దేవరపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ భీమవరపు శ్రీలక్ష్మి ,దేవరపల్లి ఆనందకుమార్, దయామణి, శర్లీ, దేవరపల్లి మోహన్ రావు పాల్గొన్నారు.



తోట్లవల్లూరులో...



గుడివాడలో పింఛన్లు అందిస్తున్న ఎంపి బాలశౌరి



పెడనలో...



చల్లపల్లిలో...



పమిడిముక్కలలో...

## చోరీ కేసులో నలుగురు అరెస్ట్

**ప్రజాశక్తి-గన్నవరం** : గన్నవరం మండలం, గొల్లపల్లి గ్రామం ఊరి శివార్ల లోని మామిడి తోటలో దొండపాటి సుబ్బా రావుని నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులు ధరించి కత్తి తోటి దాడి చేసి ఆయన చేతులకు ఉన్న 96 బంగారపు ఉంగరాలను, ఒక సెల్ ఫోన్ దోపిడీ చేసిన కేసులో దొంగలను అరెస్టు చేసినట్లు శనివారం గన్నవరం సబ్ డివిజన్ డిఎస్పి జయసూర్య తెలిపారు. గన్నవరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత నెల 28వ బాధితుడు దొండపాటి సుబ్బారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారన్నారు. కృష్ణ జిల్లా ఎస్పి జాషువా ఆదేశాల మేరకు గన్నవరం సిఐ పి. కనకరావు నేతృత్వంలో మూడు స్పెషల్ టీములు దర్యాప్తు చేసారని చెప్పారు. సదరు కేసులో దోపిడీకి పాల్పడిన కలపాల సందీప్ సన్నీ (గొలనపల్లి,) రెడ్డి పూర్ణ చందర్‌రావు (వడ్లమాను,) పులపాక విజయ్ (గొల్లనపల్లి,), కటారి వెంగల్ రావు( కంభంపాడు) చోరీకి పాల్పడినట్లు గుర్తించారని తెలిపారు. సిబికి రాబడిన సమాచారం మేరకు ముద్దాయిల ను శనివారం గన్నవరం మండలం గోపవారిగూడెం వైన్ షాప్ దగ్గరలోని బిల్డింగ్ బ్లాక్స్ వెంచర్స్ వద్ద అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారుగా రూ 2,65,000 విలువ చేసే 53 గ్రాముల బరువు కల 06 బంగారపు ఉంగరాలు రికవరీ చేసామని వివరించారు. అలాగే ముద్దాయిలు నేరం లో ఉపయోగించిన చాకు ను మరియు ఒక బ్లాక్ పల్సర్ బైకును ను సీజ్ చేశామని చెప్పారు. ముద్దాయిలను గన్నవరం మేజి స్ట్రేట్ ముందు హాజరుపరుస్తామన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం** : ఇబ్రహీంపట్నంలోని విటి పిఎస్ కూలింగ్ కెనాల్ స్టేజ్ 2 గేట్ వద్ద శనివారం ఒక గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందని ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు. స్థానికులు సమచారంతో సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు మతదేహాన్ని వెలికితీశారు. మృతుడి వయసు 40 నుంచి 45 ఏళ్ల మధ్య ఉంటుందని, వంకాయ రంగు, సిమెంట్ రంగు తెలుపు రంగు కలిగిన హాఫ్ హాండ్స్ టీ షర్ట్, నీలం రంగు,కాఫీ రంగు గడుల లుంగీ కలిగి ఉన్నట్లు తెలిపారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతని ఆచూకీ తెలిసినవారు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

## వారాంతపు సంతలో దొంగలు హల్‌చల్

**ప్రజాశక్తి- కోడూరు** : కోడూరు మండలంలోని కోడూరు గ్రామంలో వారపు సంతలో దొంగలు హల్ చల్ చేశారు. శుక్రవారం కోడూరు సంత మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించిన వారపు సొంత వద్ద దొంగలు కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజల సెల్ ఫోన్ లను అపహరించారు. ఆరుగురు సెల్ ఫోన్లను దొంగలు అపహరించినట్లు సమాచారం. బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గతవారం వారపు సంతలో కూడా దొంగలు ఇదే తరహాలో సెల్ ఫోన్లు చోరీ చేశారు. రెండు వారాల నుంచి వారపు సంతలో దొంగలు హల్ చల్ చేయడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

**ప్రజాశక్తి ఉయ్యూరు** : జాతీయ నేత్రదాన పక్షోత్సవాలులో భాగంగా కంటి వెలు గును అవ్వ తాతలు సద్వినియోగం చేసుకోవాలని ఆప్తాల్మిక్ అధికారి వివి రాజేష్ కుమార్ అన్నారు. మూడవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ స్కూలు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడంతోపాటు అవగాహన సదస్సు కూడా నిర్వహించడం జరిగిందని, మనిషి చనిపోయిన తర్వాత కళ్లని దానం చేస్తే బతికున్న ఇద్దరు గుడ్డివారికి చూపుని ప్రసాదించిన వాళ్ళం అవుతామని , అదేవిధంగా చనిపోయిన మనిషి ఆరు గంటలలోపు కార్నియాన్ని తీసుకుని వేరే వారికి అమర్చవచ్చని ఆయన తెలిపారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయభారతి, స్కూల్ హెడ్మాస్టర్ ఉదయభాను ,ఆశాలు పరిశుద్ధం, కస్తూరి ,లక్ష్మి, వాలంటీర్ సలోమి అంగన్వాడీ సిబ్బంది అపర్ణ, గ్రామ ప్రజలు స్కూలు పిల్లలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పారిశుధ్యంపై అవగాహన

**ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ:** పాఠశాల విద్యార్థులకు మంచి ఆరోగ్యం కోసం పారిశుధ్యం అనే నినాదంతో విద్యార్థులకు శానిటేషన్‌పై అవగాహన కల్పించేందుకుగాను హైజీన్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని హార్పిక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ జైన్ అన్నారు. నగరంలోని వివిధ పాఠశాలల్లో అవగాహణా కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు శానిటేషన్ కిట్లను అందచేశారు. ఈసందర్భంగా గౌరవ్ జైన్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం, కో కరిక్యులం ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా పాఠశాల విద్యార్థులకు శానిటేషన్ నిర్వహణపై ప్రత్యేక కిట్లను హార్పిక్ సంస్థ రూపొందించిందని ఇవి అన్ని పాఠశాలల విద్యార్థులకు అందచేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకుగాను పరిశుభ్రమైన మరుగుదొడ్డిని ఉపయోగించాలని విద్యార్థులకు తెలియచేస్తున్నామని తెలిపారు. హార్పిక్ సంస్థ ప్రతి ఏటా విద్యార్థుల ఆరోగ్యం కోసం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఇందులో భాగంగానే శానిటేషన్ కిట్లను అందచేస్తున్నట్లు తెలిపారు.


బేగ్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

## ఎంఎస్ బేగ్ జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-భవానీపురం:** టిడిపి పశ్చిమ మైనార్టీ నాయకులు ఎంఎస్ బేగ్ జన్మదిన వేడుకలు శనివారం నగరంలోని పలుచోట్ల ఘనంగా జరిగాయి. 40వ డివిజన్ అధ్యక్షులు పొనుగుపాటి చిన్నసుబ్బయ్య కార్యాలయంలో పలు డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీల ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురభి బాలు, యేదుపాటి రామయ్య, శివశర్మ, సుభాని, దూది బ్రహ్మయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్, దేవరకొండ చక్రవర్తి, క్లస్టర్ ఇంచార్జ్ బేవార సాయి సుధాకర్ పాల్గొన్నారు. అలాగే చిట్టినగర్ అమ్మవారి గుడిలో బేగ్ పేరిట తెలుగు మహిళ నాయకురాలు సుకాశి సరిత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సరికొత్తగా రాయల్ ఎన్‌ఫీల్డ్

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** మోటార్ సైక్లింగ్, ఆటోమోటివ్ చరిత్రలో శాశ్వతమైన పేరును లిఖించుకున్న రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 350 సరికొత్త వాహనాన్ని మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ప్రతినిధి ఎం.డి. ఎస్. ప్రసాద్ తెలిపారు. నగరంలోని రాయల్ ఎన్‌ఫీల్డ్ డీలర్ షిప్ వద్ద ఆయన మాట్లాడుతూ కొత్త రూపం రాయల్ ఎన్‌ఫీల్డ్‌గా, మిడ్ సైజ్ 250 సిసి, 750 సిసి మోటార్ సైకిల్ విభాగంలో గ్లోబల్ లీడర్‌గా కొనసాగుతుందన్నారు కొత్తగా 2023 బుల్లెట్ 350ని మార్కెట్లోకి తీసుకువచ్చి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందని తెలిపారు. సూపర్ రిఫైన్డ్, స్మూత్ జె సిరీస్ ఇంజన్ ఫ్లాట్‌ఫారమ్‌పై రాయల్‌ఎన్‌ఫీల్డ్ తన స్టామినాను ప్రదర్శించిందని తెలిపారు. ఈమోటార్ సైకిల్ తొమ్మిది దశాబ్దాల వారసత్వం కలిగి ఉందన్నారు. స్థిరత్వం కలిగిన సౌందర్యం, హస్తకళల కలయికతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని కొత్త మోడళ్లను తీసుకురానున్నట్లు తెలిపారు.

## 'ఐసిఐసిఐ గిఫ్ట్ ప్రో' ప్రారంభం

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ వినూత్నంగా గిఫ్ట్ ప్రో పథకాన్ని ప్రారంభించినట్లు సంస్థ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిత్ పాలా తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సంస్థ కార్యాలయంలో ఆయన వివరాలను తెలియచేశారు. వినూత్న ఆదాయ ప్రణాళికగా ఎంచుకునే వారికి గిఫ్ట్ ప్రో పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇది వినియోగదారులకు ప్రతి సంవత్సరం పెరుగుతున్న ఆదాయాన్ని లేదా స్థిరమైన ఆదాయాన్ని పొందే అవకాశాన్ని అందిస్తుందన్నారు. అదనంగా ఈనాన్ పార్టిసిపేటింగ్ సేవింగ్స్ ప్రొడక్ట్ యొక్క లైఫ్ కవర్ భాగం కుటుంబ ఆర్థిక భద్రతను కూడా అందిస్తుందన్నారరు. ఐసిఐసీఐ గిఫ్ట్ ప్రో కస్టమర్‌లు ఇతర సైకర్యాలతో పాటు ఆదాయ ప్రయోజనాలను కూడా పొందే అవకాశం ఉందని తెలిపారు. ప్రీమియం చెల్లింపు కాలం ఎంపిక చేసుకునే అవకాశం అందించడం ద్వారా వారి ప్రత్యేక అవసరాలను తీర్చుకోవడానికి కూడా ఉపయోగపడుతుందన్నారు.


పెనుగంచిప్రోలులో విద్యుత్ కాపీలు దహనం


షేర్‌మహ్మద్‌పేటలో...

# భారాలపై నిరసనలు

- విస్తృతంగా సిపిఎం 'సమరభేరి'
- రేపు ధర్నాలపై ప్రచారం

**ప్రజాశక్తి-విజయవాడ:** అధిక ధరలు అరికట్టాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, విద్యుత్ భారాలను రద్దు చేయాలని కోరుతూ రాణిగారితోట 17వ డివిజన్, కృష్ణలంక 20వ డివిజన్‌లో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం 'సమరభేరి' ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ అధిక ధరలు అరికట్టాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 4వ తేదీన గాంధీనగర్‌లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో నగరంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు నగర కార్యదర్శివర్గ సభ్యులు పుప్పాల కృష్ణ, నగర నాయకులు తమ్మిన చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, కోరాడ రమణ, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. దుర్గాపురంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, శివ, ఆశా, కృష్ణమూర్తి, దేవి, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** అధిక ధరలు అదుపు చేయలేని ప్రభుత్వాలను గద్దె దింపాలని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో శనివారం సమరభేరి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.లక్ష్మణ, ఎ.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. 51వ డివిజన్ సిపిఎం నాయకులు కె.సూరిబాబు ఆధ్వర్యంలో 160, 161, సచివాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.సత్యబాబు, కె.సూరిబాబు, వెంకటరత్నం, లక్ష్మీ, అపాయమ్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ, అనాసాగరం, డివిఆర్ కాలనీ సచివాలయాల వద్ద సిపిఎం నాయకులు శనివారం నిరసనలు తెలిపారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సచివాలయ అధికారులకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్, పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిమ్, కర్రి వెంకటేశ్వరరావు, జంగా దామోదర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసనగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం సిపిఎం శాఖ కార్యదర్శి కాపా దేవేందర్‌నాథ్, గుంజి నాగరాజు, నందేటి రామకృష్ణ, రాజారెడ్డి, ఎర్రం ెట్టి ఈరమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని షేర్ మహమ్మద్‌పేట గ్రామ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ధరలు తగ్గించాలని కోరుతూ సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. విద్యుత్ బిల్లులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాకనబోయిన లింగారావు, దంతాల వెంకటేశ్వర్లు, కోట కృష్ణ, ఎస్ రామనాథం, షేక్ గౌస్‌మియా పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** స్థానిక పాత సినిమా హాల్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా విద్యుత్ బిల్లులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వల్లభదాసు గురవయ్య, సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు, కమతం రాణి, అంకుల్ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-వత్సవాయి:** వత్సవాయి మండల కేంద్రంలో సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కన్నెవేడు గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సిహెచ్.హనుమంతరావు, మండల కమిటీ సభ్యులు బి.రాము, కె.వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, పుల్లయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు సచివాలయాల వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొండపల్లి పట్టణ కార్యదర్శి ఎం.మహేష్, ఎ.విఠల్ రావు, శివ సుందరరావు పాల్గొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో బి కాలనీ క్వార్టర్స్ వద్ద కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మహేష్, నాయకులు బాషా, బాబ్జీ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


**ప్రజాశక్తి-సింగ్‌నగర్:** విజయవాడ 59వ డివిజన్ రాజగురు సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జి.నటరాజు మాట్లాడుతూ పెరిగిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.కృష్ణ, మురారి, ఎం.నాగార్జున, ఎ.పున్నారావు, ఎం.డేవిడ్ పాల్గొన్నారు. శాంతినగర్‌లోని 257, 258 సచివాలయల్లో పరిధిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్, చింతల అరుణ, వి మహేష్, లీల సాగర్, విజయ పాల్గొన్నారు.


విజయవాడ 50వ డివిజన్‌లో...


విజయవాడ 17వ డివిజన్‌లో...


దుర్గాపురంలో...


శాంతినగర్‌లో నిరసన


నందిగామలో...


మైలవరంలో...


విజయవాడ 59వ డివిజన్‌లో నిరసన


కొండపల్లిలో కరపత్రాల పంపిణీ

# ధరల అదుపులో ప్రభుత్వాలు విఫలం

## ● సమరభేరీలో సిపిఎం నాయకులు



గుడ్లవల్లేరులో...

**ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిరుద్యోగం, విద్యుత్ ఛార్జీలు, అధిక ధరలకు ప్రజా వ్యతిరేక విధానాలపై శనివారం బాపులపాడు గ్రామ ఇంద్రానగర్ హైటెక్ సిటీ లో సిపిఎం టౌన్ శాఖ కార్యదర్శిలు ఆధ్వర్యంలో పాంప్లెంట్లు పంపిణీ చేసి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. అనంతరం గ్రామ సచివాలయం లో సంతకాలతో కూడిన పత్రాలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ శాఖ కార్యదర్శి తాళం మధు,తోట కోటేశ్వరరావు,నల్లి ఆంజనే యులు, గురవన సన్యాసిరావు,తాటికొండ వీరబాబు, సాతులూరి బాలరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగవ తేదీ మండల కేంద్రంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చల్లపల్లి 2సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ పూషడపు విష్ణుకు శనివారం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ప్రజలకు అనేక సమస్యలు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు తీసివేయాలని, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కూడలిలో సమరభేరి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, నంద్యాల ప్రభు, కార్యకర్తలు కలపాల దావీదు, గోళ్ళ,సాంబశివరావు, షేక్ సుభాని, మోటుపల్లి సుధాకర్, బళ్ళ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని కొత్త మాజేరు,లక్ష్మీపురం, చింతల మడ, రామానగరం, నారాయణ రావు నగర్, బస్టాండ్ సమీపంలోని ఆటో స్టాండ్, నాదెళ్ల వారి పాలెం, నిమ్మగడ్డ, పాత నడకుదురు,వెలివోలు గ్రామాలలో సిపిఎం పార్టీ నాయకులు బందాలుగా ఏర్పడి, సమరభేరి కరపత్రాలను పంచుతూ, ప్రజలను సంతకాలు సేకరించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** అంగలూరు ప్రధాన కూడళ్లలో విద్యాసంస్థలు ప్రభుత్వ కార్యాలయాలలో శనివారం కరపత్రాలను పంపిణీ చేశారు అనంతరం దళిత వాడ లో జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు.ఎం. పొలినాయుడు సిపిఎం నాయకుడు బి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకారణ విధానాన్ని ఆపాలని, గ్యాస్ ధర 400 ల కు తగ్గించాలని, కరెంట్ యూనిట్ రూపాయికి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు అవుటపల్లి సాంబయ్య,కౌలు రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు మామిడి బాబూరావు,చిలుముల ఏడుకొండలు,కర్రే పద్మ,చిలుముల స్వామి,మామిడి హితేష్ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-గన్నవరం :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని సిపిఎం మండల నాయకులు బడుగు మరియదాసు అన్నారు. శనివారం బుద్ధవరం పంచాయతీ కార్యదర్శియితీ సమస్యలపై సిపిఎం నాయకులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. బుద్ధవరం సర్పంచ్ బాలమ్మ మాట్లాడుతూ..నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి. పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించాలన్నారు. ధరల నియంత్రణ నిధి ఏర్పాటు చేయాలని, ప్రజాపంపిణీ ద్వారా కందిపప్పు, నూనె, ఇతర సరఫరా పునరుద్ధరించాలని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ దశరథ రామయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా గన్నవరం, ముస్తాబాద్, సూరంపల్లి పంచాయతీలో కార్యదర్శులకు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు.సిపిఎం నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్నటువంటి భారాలను తగ్గించాలని ఉంగుటూరు సచివాలయంలో సెక్రెటరీకి సిపిఎం నాయకులు వినతిపత్రం అందించారు. అలాగే గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. సిపిఎం మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు పులి శ్రీనివాసరావు, జుజ్జువరపు ఏసుపాదం, నరిసెట్టి శ్రీనివాసరావు, నరిశెట్టి బ్రహ్మయ్య, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** కోడూరు మండలంలోని విశ్వనాదపల్లి గ్రామంలో సిపిఎం మోపిదేవి మండల కమిటీ అద్వర్యంలో సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు వద్దు, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, 400 రూపాయలకే గ్యాస్ ఇవ్వాలని, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌటపల్లి రవి, సిపిఎం పార్టీ నాయకులు బసవయ్య మోహన్రావు, తాతయ్య, కైలే ఏసు పాదం, తోట వెంకటేశ్వర్లు, తాండూ పున్నయ్య, తండురంగారావు తదితరులు పాల్గొన్నారు

### బిజెపి విధానాలను తిప్పి కొట్టాలి

**ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ 33 వార్డ్ టైలరింగ్ స్ట్రీట్ లో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు బసవ అరుణ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ గ్యాస్ బిజెపి 2014 లో వచ్చేనాటికి రూ.450లు ఉందని ప్రజలపై నిజంగా ప్రేమ ఉంటే తిరిగి అదే రేటుకు ఇవ్వాలని డిమాండ్ చేసారు. సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తాన్న మోదీ ఇవ్వకపోగా ఇప్పుడు రెండు లక్షల ఉద్యోగాలు పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు తాడికొండ రాణి, తుమ్మలపల్లి ఝాన్సీ, ఎక్కలి కుమారి, తాడికొండ మణి, వల్లంపల్లి వాణి, రెడ్డి మణి, రెడ్డి తనూజ, టైలర్ నాయకులు షేక్ ఇస్మాయిల్, దుర్గ, రజియా, కారంసెట్టి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. అలాగే రోజు రోజుకీ నిత్యావసర వస్తువుల ధరలు హద్దు అదుపు లేకుండా ఆకాశాన్నంటుతున్నాయని వాటిని వెంటనే తగ్గించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ సమరభేరి ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు పి రజిని, సమీర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు :** ట్రూ ఆఫ్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, ఫిక్స్ చార్జీల పేరుతో చార్జీలు వసూలు చేయడం దారుణమని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు అన్నారు. సిపిఎం సమరభేరి కార్యక్రమంలో భాగంగా కంకిపాడు మండలం మద్దూరు సచివాలయం వద్ద కరెంటు బిల్లులు తగలబెట్టి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ మొదలగు , నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం కరెంటు చార్జీలు మరింత పెంచి ప్రజల మీద భారాలు వేస్తున్నాయన్నారు. అనంతరం మద్దూరు, ప్రొద్దుటూరు సచివాలయ కార్యదర్శులకు అర్జీలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దూరు శాఖ కార్యదర్శి పోతాబత్తిన దుర్గాప్రసాద్, నాయకులు పితా నాగేశ్వరరావు, అప్పారావు, ప్రొద్దుటూరు శాఖ కార్యదర్శి డి సుందరం, ఈడ కోటేశ్వరరావు, ఎం మాధవరావు, ఈడ పరుశురామయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మొవ్వ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగవ తేదీ మండల కేంద్రంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు శీలం నారాయణరావు పిలుపునిచ్చారు. స్థానిక సచివాలయం గుత్తికొండ రామ్ కుమార్ శనివారం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొల్లా సుబ్రహ్మణ్యేశ్వర, మొవ్వ శాఖ కార్యదర్శి కాకి రాజశేఖర్, తప్పిట లాజం పాల్గొన్నారు.



గన్నవరంలో...



హనుమాన్‌జంక్షన్‌లో...




మొవ్వలో...



గుడివాడలో...



చల్లపల్లిలో...



కంకిపాడులో..



కోడూరులో...



## కృష్ణా వర్సిటీని సందర్శించిన అధికారుల బృందం

**ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ :** స్టాఫ్ సెలక్షన్ కమీషన్ (ఎస్.ఎస్.సీ)-2021 ద్వారా అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్‌గా ఎంపికై కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న 37 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ 9 వారాల ట్రైనింగ్ ప్రోగ్రాం విలేజ్ అటాచ్మెంట్, భారత్ దర్శన్ లో భాగంగా కష్ణా యూనివర్సిటీ ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ కి యూనివర్సిటీ బిజినెస్ మానేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ డి.సూర్య చంద్ర రావు, బిజినెస్ మానేజ్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ సీహెచ్. జయ శంకర ప్రసాద్ యూనివర్సిటీ కి సంబంధించిన వివిధ రకాల విభాగాల గురించి, పరిపాలన అంశాల గురించి, పద్ధతుల గురించి, చట్టాల గురించి, మేనేజ మెంట్ నందు ప్రిన్సిపుల్స్, ప్రాక్టీసెస్, ఫంక్షన్స్ గురించి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి. జ్ఞానమణి మాట్లాడుతూ క్రొత్తగా ఎంపికైన అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ కి అభినందనలు తెలుపుతూ దేశ నిర్మాణంలో,శాసనాల రూప కల్పనలో వివిధ విభాగాలలో పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ ముఖ్య భూమిక పోషించాలని కాబట్టి నైపుణ్యాలను నేర్చుకుంటూ ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమం లో రిటైర్డ్ జడ్జి జయసూర్య, బయో టెక్నాలజీ మరియు బయో సైన్సెస్ అధ్యాపకులు డాక్టర్ పి. వి. బ్రహ్మ చారి తదితరులు పాల్గొన్నారు.

## 11 నుండి బాల బాలికలకు పోటీలు

**ప్రజాశక్తి-గన్నవరం :** పాఠశాల క్రీడా సమాఖ్య (యస్‌జిఎఫ్ ) గన్నవరం మండలం అండర్-14,17 బాల బాలికల ఎంపికలు ఈ నెల 11 తేదీన అథెలిటిక్స్ 14,17బాల బాలికలకు 13,14వ తేదీలలో క్రీడలను గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం లో నిర్వహిస్తున్నట్లు మండల క్రీడా సమన్వయకర్త ధనియాల నాగరాజు పత్రికలకు శుక్రవారం తెలిపారు. కాగా 11 తేదీ అండర్ 14,17 బాల బాలికలకు అథెలిటిక్స్ అలాగే 13వ తేదీన 14,17బాలురకు 14వ తేదిన 14,17. బాలికలకుపోటీలు, ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదెలిటిక్స్ 11వ తేదీ బాల బాలికలకు జరుగుతుందని తెలిపారు. మండలం లోని అన్ని పాఠశాల లు పాల్గొనాలని కోరారు ఈ క్రీడలలో పాల్గొనే బాల బాలికలకు ఉచిత భోజనం ఏర్పాటు చేయడం జరిగినందున తప్పనిసరిగా పోటీలకు హాజరవుతున్న బాల బాలికల వివరాలను ముందుగా ఇచ్చిన ప్రొఫార్మా లో సంబందిత మండల సమన్వకర్తకు తెలియజేయవలెనని నాగరాజు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నికాయిట్,త్రోబాల్ షటిల్ బాడ్మింటన్, బాల్ బాడ్మింటన్, యోగ, అథెలిటిక్స్ తదితర క్రీడలలో పోటీలు జరుగుతాయని నాగరాజు తెలిపారు.వివరాలకు 9490798909నంబర్ లో సంప్రదించాలని ఆయన కోరారు.

## రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి



మాట్లాడుతున్న ఎఇ సత్యనారాయణ

**ప్రజాశక్తి-పమిడిముక్కల :** రైతులు నీటిని పొదుపుగా వినియో గించుకోవాలని వీరంకిలాకు ఇరిగేషన్ ఏఇ సత్య నారాయణ అన్నారు. శనివారం మండలంలోని వీరంకులాకు బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షం లేని కారణంగా నదుల్లో నీటిమట్టం తగ్గిందన్నారు. ప్రస్తుతం నీరు అందుబాటులో లేదని, ఉన్న నీటిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. మండలం లోని అగ్నిపర్రు, పెనుమచ్చ, మేడూరు గ్రామాల్లోని రైతులకు ఎప్పటికప్పుడు నీటిని విడుదల చేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో సూపర్వైజర్ అబ్దుల్ అజాజ్, సిబ్బంది రామకృష్ణ, వెంకటేవ్వరరావు, శీనుకుమార్ పాల్గొన్నారు.

## 4న గాంధీనగర్లో ధర్నా : సిపిఎం

**ప్రజాశక్తి - విజయవాడ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల గాంధీనగర్‌లోని తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తెలిపారు. ఈ ధర్నాలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**మొదటిపేజీ తరువాయి**

## నీరుగారిన స్వచ్ఛ సంకల్పం

గ్రామ పంచాయతీల్లో లక్షలాది రూపాయలు గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను ఉపయోగించి షెడ్లను నిర్మించారు. వాటిల్లో సింగిల్ డిజిట్ గ్రామ పంచాయతీల్లో కూడా చెత్త నుంచి సంపద సృష్టి జరగడంలేదు.

**పంచాయతీ పారిశుధ్య కార్మికుల్లా మారిన క్లాప్ మిత్రాలు!**

250 గృహాలకు ఒకరు చొప్పున జిల్లాలోని 491 గ్రామ పంచాయతీల్లో 2,685 మంది క్లాప్ మిత్రాలను నియమించాలి. షెడ్ మేనేజ్‌మెంట్‌కు వాచ్‌మెన్లను, సూపర్ వైజర్లను నియమించాలి. ఆదిశగా చర్యలు లేవు. అవసరమైన సిబ్బందిలో సగం మందిని కూడా గ్రామ పంచాయతీల్లో నియమించలేదు. 1273 మంది క్లాప్ మిత్రాలు మాత్రమే పనిచేస్తున్నారు. 2022 ఏప్రిల్ వరకు క్లాప్ మిత్రాల వేతనాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా విడుదల చేశాయి. ఆ తర్వాత నుంచి నిలిపివేడంతో పంచాయతీల నిధుల నుంచే క్లాప్ మిత్రాలకు వేతనాలు ఇవ్వాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆర్థికంగా వెసులుబాటులేని మైనర్ పంచాయతీలకు సంపద కేంద్రాల నిర్వహణ భారంగా మారింది. వేతనాలు చెల్లిస్తున్న గ్రామ పంచాయతీలు నిర్దేశించిన చెత్త సేకరణ, సంపద కేంద్రాల నిర్వహణ విధులు అప్పగించకుండా పంచాయతీల్లో పారిశుధ్య, ఇతర అవసరాలకు వారిని ఉపయోగించుకుంటున్నాయి. సంపద కేంద్రాల నిర్వహణ గాలికి వదిలేశాయి.

**మౌలిక వసతుల లేమి**

సంపద తయారీకి షెడ్ల వద్ద చెత్త కటింగ్ మిషన్, చెత్తను కుళ్లబెట్టేందుకు వాటర్ బోర్, ఎరువు తయారీకి వానపాములు, ఇతర యంత్రాలు, విద్యుత్ సౌకర్యం అవసరం. గ్రామాల్లో చెత్త సేకరణకు 967 ట్రైసైకిళ్లకుగాను 547 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. 645 ట్రైసైకిళ్లు స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ సమకూర్చాల్సి ఉంది. 322 షెడ్లకు విద్యుత్ సౌకర్యం లేదు. 251 షెడ్లకు వాటర్ కనెక్షన్లు లేవు. 73 షెడ్లకు రోడ్డు వసతి లేదు. ఈ మౌలిక వసతులు సమకూర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. దీంతో స్వచ్ఛ సంకల్పం లక్ష్యం నీరుగారుతోందనే చర్చ జరుగుతోంది.

## కార్మికుల సమస్యలపై ఉద్యమం ఉధృతం

కార్మికులకు మాత్రం కన్నీళ్లు మిగులుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు మునిసిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీని విస్మరించి, పర్మినెంట్ చేయకుండా నాలుగున్నరేళ్ల నుండి కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఇంజనీరింగ్ కార్మికులను వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. నగరంలోని వాటర్ వర్క్సులో కార్మికుల సంఖ్య తగ్గిన కారణంగా ఉన్న కార్మికులపై విపరీతమైన పని భారం పెరిగిందన్నారు. దీని వల్ల కార్మికులు అనేకరకాలుగా ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు. వ్యాధుల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. విపరీతమైన పని ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో వెంటనే కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తింప చేయకుండా కోత పెడుతోందని విమర్శించారు. సంక్షేమ పథకాలను కార్మికులకు వర్తింప చేయాలని, అంతేగాక కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నగర్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ కనీసం కార్మికులకు పండగ పూట కానీ, ఆదివారాలు గాని సెలవులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సెలవులు మంజూరు చేయాలని విఎంసి అధికారులను డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్, రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని కోరారు. పనిలో మాత్రం ఎమర్జెన్సీ వర్క్ అని పగలు, రాత్రనక కార్మికులతో పని చేయిస్తూ... జీతాలు మాత్రం ఎమర్జెన్సీ వర్క్‌కు తగినట్లుగా ఇవ్వడం లేదని అన్నారు. ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికులను కలుపుకొని తమ యూనియన్ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ వాటర్ వర్క్స్ కార్మికులు నల్ల శ్రీను, ఉప్పు శ్రీను, జయపాల్, దుర్గారావు, వేణు, మహేష్, సైదులు, డ్రైనేజీ కార్మికులు నరేంద్ర, బత్తుల బ్రహ్మయ్య, జయరావు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం నిరసన దీక్షను సిఐటియు నాయకులు కె.దుర్గారావు, కోటి బాబు విరమింప చేశారు.

## ఇంధన ధరలు, పన్నులతో రవాణా రంగం కుదేలు

### ధర్నాలో సిపిఎం రాష్ట్ర నేత సిహెచ్.బాబూరావు



**ప్రజాశక్తి - విజయవాడ :** పెరిగిన ఇంధన ధరలు, వాహన పన్నులతో రవాణా రంగం కుదేలైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. దీంతో రవాణా రంగంపై ఆధారపడిన కార్మికులు, స్వయం ఉపాధితో బతికే వారి జీవితాలు అగమ్యగోచరంగా మారాయన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ధరలు, పన్నుల భారాలు, ఉపాధి కల్పనపై సాగుతున్న సమరభేరిలో భాగంగా శనివారం విజయవాడలో ఆటో, రవాణా కార్మికుల ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనకు బాబూరావు, సిఐటియు నేత కె.దుర్గారావు మద్దతు తెలిపారు. మోడీ, జగన్ సర్కార్ల తీరుతో కార్మికులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. సమరభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్లు ప్రదర్శించారు. రవాణా రంగంపై భారాలను నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ రైల్వే స్టేషన్ పార్సెల్ గేట్ ఆటో స్టాండ్ వద్ద జరిగిన ఆటో కార్మికుల సమావేశంలో బాబూరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాహన మిత్ర కాదు, వాహన శత్రు ప్రభుత్వాలుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మికుల శ్రమను ఓలా, ఉబర్, రాపిడో తదితర బడా కంపెనీలు దోచుకుంటున్నాయన్నారు. బడా కంపెనీలను ప్రోత్సహిస్తూ, చిన్న, మధ్యతరగతి స్వయం ఉపాధి చేసుకునే వారిని పాలకులు దెబ్బతీస్తున్నారని అన్నారు. పెట్రోలు, డీజిల్, సిఎన్‌జి రేట్లు అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోయాయన్నారు.



**59వ డివిజన్లో...**

**అజిత్‌సింగ్‌నగర్ :** 59వ డివిజన్ రాజగురు సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాల కారణంగా ప్రజలపై విపరీతంగా భారాలు పడుతున్నాయన్నారు. ఈ భారాలను ప్రజలు ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.కృష్ణ మురారి, ఎం.నాగార్జున, ఎ.పున్నరావు, ఎం.డేవిడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సింగ్‌నగర్‌లోని వార్డు సచివాలయంలో వినతిపత్రం అందజేశారు.



**విస్సన్నపేటలో...**

**విస్సన్నపేట :** విస్సన్నపేట తాత కుంట్ల నరసాపురం సచివాలయాల్లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడారు. సిపిఎం విస్సన్నపేట టౌన్ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం, నాయకులు జి.రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి వైద్య చికిత్సకు లక్ష ఆర్థిక సాయం

### సిఎం ఆదేశంతో కలెక్టర్ అందజేత



**ప్రజాశక్తి - విజయవాడ :** మల్టిపుల్ డిజబిలిటీతో బాధపడుతున్న రెండున్నర సంవత్సరాల బైపిళ్ళ నారాయణ నిఖిల్‌కు జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. శనివారం నగరంలోని ఏ కన్వెన్షన్ సెంటర్లో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు కుమారుని వివాహానికి హాజరై తిరిగి వెళ్లే సమయంలో అక్కడ ఎడమ కన్ను, చెవి అంగవైకల్యం మల్టిపుల్ డిజబిలిటీ తో బాధపడుతున్న రెండున్నర సంవత్సరాల నారాయణ నిఖిల్‌ను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పరామర్శించారు. నగరంలోని భవానీపురం 38వార్డు కొత్తపేటలో నివాసం ఉంటున్న బైపిళ్ళ రమేష్, లక్ష్మీ పద్మ దంపతుల కుమారుడు నారాయణ నిఖిల్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడని మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యను విన్న సిఎం జగన్...నిఖిల్‌కు వైద్య సేవల నిమిత్తం ఆర్థిక సాయం చేయాల్సిందిగా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావును ఆదేశించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ లక్ష రూపాయల చెక్కును శని తన కార్యాలయంలో అందజేశారు.

### 'స్వచ్ఛమైన గాలి, నీలి ఆకాశం' లక్ష్యంగా

## 5,7 తేదీల్లో విఎంసి కార్యక్రమాలు

**ప్రజాశక్తి-విజయవాడ:** 4వ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా "స్వచ్ఛమైన గాలి, నీలి ఆకాశం" లక్ష్యంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కోరారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... స్వచ్ఛమైన గాలి, నీలి ఆకాశం లక్ష్యంగా, గాలిని కాలుష్యం కాకుండా ఎలా మెరుగుపరుచుకోవాలనే ఉద్దేశంతో ఈ నెల 5, 7 తేదీల్లో విఎంసి ఆధ్వర్యాన పలు



కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరంలోని అన్ని పాఠశాలల పిల్లలతో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 5న డ్రాయింగ్ పోటీలు, సైన్స్ ఫెయిర్, ప్రయోగాలు, సజనాత్మక పోటీలు జరుగుతాయన్నారు. అలాగే 7న సైకిల్ థాన్ – వాక్ థాన్ ఈట్ స్ట్రీట్ నుండి ప్రారంభించి బెంజ్ సర్కిల్ వరకు పర్యావరణ అనుకూలమైన రవాణా విధానాల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని లక్ష్యంగా పెట్టుకోవాలని, సైకిల్ థాన్ – వాక్ థాన్ ద్వారా సందేశాన్ని తెలుపుతూ కాలి నడకన, సైకిళ్ళతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. విజయవాడ, పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఈ కార్యక్రమాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## 'రాగూర్'లో వైఎస్ఆర్ వర్ధంతి



**ప్రజాశక్తి - విజయవాడ :** గవర్నర్‌పేట ఎంజి రోడ్డులోని రాగూర్ స్మారక గ్రంధాలయంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరెడ్డి 14 వ వర్ధంతి జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ హాజరై వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బూదాల శ్రీనివాసరావు, తంగిరాల ప్రమీల, గ్రంథాలయ సిబ్బంది వై.ధనలక్ష్మి , కె.రాంబాబు, కె.సుబ్బయ్య పాల్గొన్నారు.

## 5న జాబ్ మేళా

**ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి :** విజయవాడ గవర్నమెంట్ ఐటిఐ ప్రాంగణంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ఉపాధి శాఖ, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపిఎస్ఎస్‌డిసి), సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. అపోలో హోమ్ హెల్త్ కేర్ లిమిటెడ్, డిమార్ట్, ఫ్లిప్‌కార్ట్‌తోపాటు మరో ఐదు ప్రైవేటు సంస్థలు పాల్గొంటున్నాయి. దాదాపు 830 పోస్టులకు సంబంధించి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలకు చెందిన ఆసక్తి గల అభ్యర్థులు తమ పేర్లను www.ncs.gov.in లో నమోదు చేసుకోవాలని ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ఉపాధి అధికారి డి విక్టర్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నమోదు చేసుకున్న వారితో పాటు నమోదు చేసుకోలేని వారు తమ బయోడేటా, సర్టిఫికేట్ల జిరాక్స్ కాపీలు, అడ్రస్ ప్రూఫ్, ఆధార్ కార్డు కాపీలతో ఈనెల 5వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ ఐటిఐ ప్రాంగణంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జరిగే ముఖాముఖికి నేరుగా హాజరు కావచ్చని ఆయన పేర్కొన్నారు.

## వేగంగా భూ రీ సర్వే : కలెక్టర్

**ప్రజాశక్తి - విజయవాడ :** జిల్లాలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్ రెడ్డికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె.ఎస్ జవహర్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో శనివారం ఆయన కార్యాలయం నుండి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో భూముల రీసర్వే, జాతీయ రహదారులు భూ సేకరణ, మార్క్‌ఫెడ్ గోడౌన్స్, పియం కీసాన్, సిసిఆర్‌సి కార్డుల జారీ తదితర అంశాలపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద రీసర్వే ప్రక్రియను వేగవంతంగా చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో మొదటి దశలో 14 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తి కాగా, ఆయా గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్, భూ హక్కు పత్రాల పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రెండవ దశలో 31 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను చేపట్టడం జరిగిందని, ఆయా గ్రామాల్లో రీసర్వే పనులు వేగంగా చేపడుతున్నామన్నారు. ఇందుకు సంబంధించి 13 నోటిఫికేషన్, డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ జారీ చేయడం జరిగిందన్నారు. ఇందులో మిగిలిన గ్రామాల్లో కూడా స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మూడవ దశ భూముల రీసర్వేలో భాగంగా జిల్లాలోని 100 గ్రామాల్లో గ్రౌండ్ టూతింగ్ ,వ్యాలిడేషన్ ప్రక్రియను పూర్తి చేసి నిర్ధేశించిన డిసెంబర్ 31వ తేది నాటికి పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుత వర్షాబావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా ఖమ్మం నుండి విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి విస్తరణ, ఎన్‌హెచ్–16 జాతీయ రహదారిలో బెంజ్‌సర్కిల్ ఫ్లైఓవర్ వద్ద ఈస్ట్ సర్వీస్ రోడ్డు విస్తరణకు సంబంధించి విజయవాడ టౌన్, గుణదల వద్ద భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేస్తున్నామన్నారు. ఎన్‌హెచ్–65 జాతీయ రహదారిలో నందిగామ బైపాస్‌కు నందిగామ, అంబారుపేట, కంచికచర్ల బైపాస్‌కు కంచికచర్ల, పరిటాల వద్ద అవసరమైన భూ సేకరణ చేస్తున్నామన్నారు. జాతీయ రహదారి – 30కు ఏ కొండూరు మండలంలో చీమలపాడు, రామచంద్రపురం వద్ద విస్తరణకు భూ సేకరణ వేగవంతం చేస్తున్నామన్నారు.



## గంగానమ్మను దర్శించుకున్న మంత్రి

**ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి పట్టణంలో గంగానమ్మ తల్లిని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల కన్వీనర్ సుజ్ఞానం, మహేష్ సతీష్, మలిశెట్టి రాజబాబు, గూడవల్లి తాతయ్య, సర్వీసింగ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లో కలర్ డే

**ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు స్కూల్లో శనివారం ఎల్లో కలర్ డే ఆనందోత్సాహాలతో నిర్వహించారు. పసుపురంగు దుస్తులు, వస్తువులు, ఆటవస్తువులతో సందడిచేశారు. పసుపురంగు విశిష్టతను స్కూల్ డైరెక్టర్ ఎంకె బాబు బాలలకు వివరించారు. పసుపురంగు ఆటవస్తువులు, బొమ్మలతో చిన్నారులు ఉల్లాసంగా గడిపారు.

## విద్యార్థులతో మరుగుదొడ్లు కడిగించడం దారుణం : ఎస్ఎఫ్ఐ

**ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ మండలం ఎస్‌పిఎస్ మున్సిపల్ హైస్కూల్లో స్కూల్ పిల్లల చేత మరుగుదొడ్లు కడిగించడం దారుణమని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం డిమాండ్ చేశారు. ఈ విషయంపై సమరం ఎస్పీఎస్ హైస్కూల్‌ను సందర్శించి విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నించి ఘటనపై వివరణ అడిగితే పొంతనలేని సమాధానాలు చెబుతున్నారన్నారు. ఈ ఘటనపై సీరియస్‌గా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని బాధ్యులపై వేటు వేయాలని డిమాండ్ చేశారు. గుడివాడ మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. అమ్మ ఒడి పేరుతో 15 వేల రూపాయలు వేస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం స్కూల్ మెయింటెనెన్స్ కోసం 2000 కట్ చేసి వాటిని ఏంచేస్తున్నారో చెప్పాలన్నారు. సరైన వసతులు లేక నాడు-నేడు పనులతో కూర్చోవడానికి గదులు సరిపోక చెట్ల కింద విద్యని అభ్యసించాల్సిన పరిస్థితి ఈరోజు మన రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇలాంటి సంఘటనలు జరగకుండా ఎక్కడైతే వర్కర్స్ లేరో వెంటనే ఆ స్కూల్లో వర్కర్స్‌ని నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా వాళ్ళ చేత పనులు చేయించుకోకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)గా కోరుతున్నామన్నారు. గుడివాడ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించినప్పుడు అనేక సమస్యలు తలెత్తాయని వాష్ రూమ్ సరిగ్గా లేకపోవడం, తాగడానికి త్రాగునీరు లేకపోవడం మొదలైన కారణాలు విద్యార్థులు చెప్పడం జరిగిందన్నారు. వీటిని విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించి వాటిపై సమీక్ష చేసి ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో వాటిని పరిశీలించాలని ఏ స్కూల్లో వర్కర్స్ లేరో ఉపాధ్యాయులు అన్నింటిని వెరిఫై చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని కృష్ణాజిల్లా ఎస్ఎఫ్ఐగా ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డివిజన్ కార్యదర్శి సమీర్, గుడివాడ కమిటీ సభ్యులు సలీం, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



మచిలీపట్నంలో సాయం చేస్తున్న బండి రామకృష్ణ

**ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి బండి రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్థిక ఇబ్బందులలో ఉన్న 14 వ డివిజన్ కు చెందిన శనపతి కుటుంబానికి రూ1,50,000, చిలకలపూడి కి చెందిన కె వెంకన్న కుటుంబానికి, రూ1,0,0000 మొత్తం 2 లక్షల 50 వేల రూపాయలకు చెక్కులను బండి రామకష్ణ చేతుల మీదగా బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టినరోజును సేవా దినోత్సవం గా జరిపామని అనవసరమైన ఆడంబరాలకు పోకుండా ప్రతి రూపాయి పేదవారికి ఉపయోగపడే విధంగా మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో సేవా కార్యక్రమాల ద్వారా ఆపదలో ఉన్నవారిని ఆదుకునేలా ఆర్థిక సహకారం అందించామని తెలిపారు. జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు భోజన ఏర్పాటు, బైపాస్ రోడ్డు కేంద్రీయ విద్యాలయం వద్ద 50 డివిజన్లో 2000 మంది పేదలకు అన్నదానం ఏర్పాటు చేశామని, బీసీ హాస్టల్స్ లో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు చేశామన్నారు. అలాగే పట్టణ మరియు మండల పరిధిలో జనసేన నాయకులు ఏర్పాటు చేసిన వివిధ సేవా కార్యక్రమాలను ప్రారంభించి కేక్ కటింగ్ చేసి పవన్ కళ్యాణ్ పుట్టినరోజును జరుపుకున్నామని బండి రామకష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, మండల అధ్యక్షులు గల్లా తిమోతి, జిల్లా నాయకులు వంపు గడవలచౌదరి, జన్ను నాగరాజు డివిజన్ ఇన్చార్జిలు, నాయకులు కొట్టేవెంకట్రావు, కర్రీ మహేష్, ఏడుంబాకుల వాసు,తోట భాస్కర్, త్రిపురారి తరుణ్,భీరం సుదర్శన్, కొండా మేస్త్రి ,ఉడుముల బుజ్జి, ఉచా చంటి, ఈవన మణిబాబు, తోట రాజేష్, నాగరాజు, పద్వి, గంపల కష్ణ, వడ్డీ చిరంజీవి,గుణ్ణంవాసు, పినిశెట్టి వేణు,చిట్టూరిశివ,చలమలశెట్టి రమేష్, మహమ్మద్ బాషి, పీతల నాగేశ్వరావు, లక్ష్మణ, వాలిశెట్టి నాగేంద్రావు, కర్ర రామకష్ణ,గాంధీ, బావిరెడ్డి మురళి, యాదర శ్రీను, పుట్టి బ్రహ్మాం, పామర్తి రాజేష్ వేముల వెంకటేశ్వరరావు, బండి శివ, సమ్మెటపవన్,దాదా, రామినాయుడు, ఏరువ హేమశ్రీ జనసేన పార్టీ యూత్ అధ్యక్షులు కూనపురెడ్డి ప్రసాద్, వేములచక్రి, తోటయశ్వంత్, రామ్ జ్యోతి, పవన్, సాయి కష్ణ, మైకేల్, నరసింహ జనసేన పార్టీ నాయకులు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

**జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం**

జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని మచిలీపట్నం లోని స్థానిక గొడుగు పేటలో మచిలీపట్నం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రామకష్ణ చేతుల మీదగా వికత శ్రీనివాస్( కొరియర్ శ్రీను) ఆధ్వర్యంలో శనివారం జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జన సైనికులు రక్తదానం చేశారు. అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ అసోసి యేషన్ నాయకులను కొండా మేస్త్రిని ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, వీర మహిళలు, జనసేన నాయకులు, మెగా ఫ్యామిలీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** జనసేనపార్టీ రెల్లి సంఘం నాయకుడు ఎం దుర్గరాజు ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదాన నిర్వహించారు. ఎస్ ఆర్ గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల యువకులు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేన పార్టీ కష్ణాజిల్లా కార్యదర్శి పేర్ని జగన్ , మండల అధ్యక్షులు తోట చిన్నారి , ప్రధాన కార్యదర్శి చిలంకుర్తి వెంకీ పాల్గొన్నారు.**ప్రజాశక్తి గూడూరు :** గూడూరు మండలం శారదాయిపేట, ముక్కలు గ్రామాలలో జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. డా. పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్, జిల్లా జెఎస్పి జనరల్ సెక్రెటరీ బత్తిన హరి రామ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు అభిమానులు, జనసైనికులు రక్తదానం చేశారు. పెడన నియోజకవర్గం జెఎస్పి నాయకులు ఎస్ వి బాబు, గళ్ళా హరీష్, శీలం సంతోష్, ముదినేని రామకష్ణ, సమ్మెట గణపతి, కనపర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఉయ్యూరు :** ఉయ్యూరులో జనసేన నాయకులు భారీ బైక్ ర్యాలీచేసి ప్రధాన సెంటర్ లో కేక్ కట్ చేసి అన్న సమారాధన చేశారు. నియోజకవర్గ నాయకులు పులి కామేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు జరుగు ఆదినారాయణ, బొప్పన శివప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ప్రముఖ సినీ హీరో, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక మందపాడులో గంజా అంజనేయులు వితరణతో పేదలకు భోజనం అందజేశారు. తొలుత నెహ్రూచౌక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి పంపిణీ చేశారు. నాయకులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, గంటా అంజి, దివిలి సురేష్, చరణ్ తేజ్, నాగసాయి, కిరణ్, అరుణ, కార్తీక్ ఫ్రెండ్ సర్కిల్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. పులిగడ్డ గ్రామ పార్టీ అధ్యక్షులు మండలి శివప్రసాద్ మిత్ర బందం ఆధ్వర్యంలో కోడూరు రోడ్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 52 కేజీల భారీ కేకును ఆ పార్టీ నాయకులు కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానాన్ని తుంగల నాయుడు, గాదె విష్ణు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర మత్స్యకార విభాగం నాయకులు లంకె యుగంధర్, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్‌నాథ్, చెన్నగిరి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, తోట ఆంజనేయులు పాల్గొన్నారు. అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు పళ్ళు అందజేశారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** ఘంటసాలలో జలదీశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద ఘంటసాల మండల జనసేన పార్టీ అధ్యక్షులు కోన రాజశేఖర్ నాయకత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి కష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మామిళ్ళపల్లి నవీన్ కష్ణ, ప్రధాన కార్యదర్శి యార్ల శ్రీకాంత్, కొండవీటి శ్రీనివాస్ పాల్గొన్నారు..



మచిలీపట్నంలో రక్తదానం చేస్తున్న దృశ్యం



అవనిగడ్డలో...



ఘంటసాలలో..



ఆర్‌డివో కార్యాలయం ఏఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## నెహ్రూచౌక్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు వినతి

**ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక నెహ్రూచౌక్‌లో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరతూ బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పెగ్యం ప్రసాదరావు ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్‌డివో కార్యాలయం ఏఓ కె.సత్య సులోచనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నెహ్రూచౌక్ సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి దారం కరుణాకర్, నియోజవర్గ అధ్యక్షులు మూపూరి మరియబాబు, పట్టణాధ్యక్షుడు గురవయ్య, ట్రెజరీ టి.మణి, నాయకులు దాసరి భానుకుమార్, గుడివాడ మధు, గోపాలరావు, బొడ్డు వెంకటసత్యసొమేశ్వరరావు, దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలు బడిలోనే ఉండాలి

**ప్రజాశక్తి పెదపారుపూడి :** కృష్ణాజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బడి బయట ఉన్న పిల్లలు బడిలోనే ఉండాలని ఇన్చార్జి ఎంపీడీవో రమణారావు ఎంఈఓ శ్రీనివాసు అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలు బడిలోనే ఉండే విధంగా పాఠశాల సిబ్బంది పనిచేయాలని ఆయన సూచించారు. ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి లోపు చదువు మానిన పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే విధంగా అలాగే 14 లేక 15 సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రైవేటుగా పదవ తరగతి చదువుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. పదవ తరగతి పాస్ అయి చదువు మానిన పిల్లలను ఇంటర్ ప్రైవేట్ గా ఇంటి వద్ద నుండి చదువుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నందున చదువుకోడానికి ఆసక్తి ఉన్న పిల్లలు ఈ అవకాశమును సద్వినియోగించుకోవాలని అన్నారు. అందుకు గ్రామ సచివాలయాలలో చదువుటకు 100 రూపాయలతో రిజిస్ట్రేషన్ చేయబడుతుందని ఎంపీడీవో, ఎంఈఓలు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంగళంపల్లి, మాండలిన్ శ్రీనివాస్ పేర్లు పెట్టడం అభినందనీయం

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** చెన్నై నగరంలో రెండు ఫ్లై ఓవర్లకు ప్రముఖ సంగీత విద్వాంసులు డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, మాండలిన్ శ్రీనివాస్ పేర్లను పెట్టడం తమిళులు తమ సంగీత ప్రియత్వాన్ని చాటుకున్నారని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ప్రశంసించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుజాతిలో జన్మించిన ఆ ఇరువురిని మన రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోయిన తమిళనాడు ప్రభుత్వం గౌరవించడం అశ్రదాయకమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి తెలుగుజాతిలో జన్మించిన మహనీయులను గుర్తించి గౌరవించాలని కోరారు. మంగళంపల్లి బాలమురళీకష్ణ పేరిట మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జాతీయ అవార్డు ఏర్పాటు చేస్తే అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దానిని కొనసాగించకపోవడం విచారకరమన్నారు. నాలుగున్నర సంవత్సరాల వైసిపి పాలనలో కళా రంగం కళా విహీనమైందని సాంస్కృతిక శాఖ నిధులు లేనిచో కార్యక్రమాలు చేయట్లేదని కళాకారులకు ఇవ్వవలసిన బకాయిలు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏ జాతికైనా ఆ జాతి కళా ప్రభావం ద్వారానే గుర్తింపు వస్తుందని, కళాకారులను జాతి సంపదగా భావించాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదష్టకరమని బుద్ధ ప్రసాద్ విచారం వ్యక్తం చేశారు.

## అప్రకటిత విద్యుత్ కోతలపై నిరసన

**ప్రజాశక్తి-తిరువూరు:** చింతలపాడు సబ్ స్టేషన్ వద్ద టీడీపీ నాయకులు రైతులతో కలిసి శనివారం అప్రకటిత విద్యుత్ కోత నిరసిస్తూ ఆందోళన చేప ట్టారు. అనంతరం తిరువూరు-గంపలగూడెం రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా



టిడిపి తిరువూరు నియోజవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్తు మాట్లాడుతూ అసలే వర్షాలు లేక వేసిన పంటను ఎలా కాపా డుకో వలో తెలియని రైతులకు విద్యుత్ కోతలు మరింత ఆందోళనకు గురిచేసాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజుల నుండి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా నిలిపివేయటం ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల ఎలాంటి ప్రేమ ఉందో అర్థం అవుతుంది అన్నారు. రైతులకు నిరంతరంగా తొమ్మిది గంటలు కరెంట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గద్దె వెంకటేశ్వరరావు, వెదురు వెంకట నర్సిరెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

## 25 క్వింటాళ్ల బియ్యం అందజేత

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలో శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్న క్యాంటీన్‌కి జగ్గయ్యపేట ప్రథమ



మున్సిపల్ చైర్మన్ శ్రీరాం బద్రీ నారాయణరావు వంద రైస్ బ్యాగులను వారి స్టాఫ్ ద్వారా అన్న క్యాంటీన్ నిర్వహకులు మైనేని రాధాకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పారేపల్లి వెంకట కృష్ణారావు, డోకుపర్తి సురేష్, పసుమర్తి రవితేజ, అమర్లపుడి రమేష్, కేళి నాగేశ్వరరావు పాల్గొన్నారు

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని గంటెల వెంకట జోగయ్య జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ విద్యార్థులకు ఉచిత హెల్త్ క్యాంపును నిర్వహించారు. గత రెండు రోజుల క్రితం హై స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో శనివారం హైస్కూల్లో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. విద్యార్థులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. అవసరం ఉన్న విద్యార్థులకు టీటీ ఇంజక్షన్‌లు ఇచ్చారు.

## నాగేంద్రమ్మకు నివాళి

**ప్రజాశక్తి-గంపలగూడెం:** మండలంలోని అమ్మిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మందపాటి



ఉమామహేశ్వర్‌రెడ్డి తల్లి నాగేంద్రమ్మ (79) అనారోగ్యతంఒ శనివారం మృతిచెందారు. ఆమెకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నాగేంద్రమ్మ భర్త సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందపాటి చిన్న గోపిరెడ్డి ఇందిరా కాంగ్రెస్‌లో పీసీసీ సభ్యునిగా ఈ ప్రాంతానికి సేవలందించారు. నాగేంద్రమ్మ మృతదేహాన్ని తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి, మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి, ఆమె భర్త సుధాకర్ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. శనివారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

## వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** కేతనకొండలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మతి చెందాడు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన ఆనంద్ శర్మ తన కుమార్తెను విజయవాడలోని ఒక ప్రవేటు కళాశాలకు పంపి తిరిగి వస్తున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఈ సంఘటన చోటు చేసుకుంది దీంతో తీవ్రంగా గాయపడిన అతనిని గుర్తించిన స్థానికులు వెంటనే విజయవాడలోని ఒక ప్రవేటు హాస్పిటల్ లో జాయిన్ చేశారు. పరిస్థితి విషమించి శుక్రవారం రాత్రి హాస్పిటల్ లో మతి చెందారు. మతుడికి భార్యతో పాటు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మూలపాడు సెక్టార్ ఎస్ఐ విజయలక్ష్మి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ట్యూషన్ సెంటర్ ప్రారంభం

**ప్రజాశక్తి-తిరువూరు:** చదువు మనిషి స్థితిగతులను మార్చేస్తుందని మండల విద్యా శాఖ రెండవ అధికారి చదల రామకృష్ణ అన్నారు. జనవిజ్ఞానవేదిక(జెవివి) సౌజన్యంతో తిరు వూరు సుందరయ్య కాలనీలో ఏర్పాటు చేసిన ట్యూషన్ సెంటర్‌ను శనివారం రాత్రి ఎంఈఓ ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికాన్ని జయించేది చదువేనని, ప్రతిఒక్కరు చదువుపై దృష్టి పెట్టి ఉన్నతవంతులుగా ఎదగాలని ఆయన సూచించారు. సుందరయ్య కాలనీలో పేద విద్యార్థులకు ట్యూషన్ చెప్పించేందుకు ముందుకు వచ్చిన జనవిజ్ఞా నవేదిక నాయకులను ఎంఈఓ అభినందించారు. చదువుతో పాటు ఆటల్లో, పాటల్లో రాణించి మంచి విద్యా ర్థులుగా పేరు తెచ్చుకోవాలని జనవిజ్ఞానవేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ వల్లభనేని రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ గంగాధర్, చెకుముకి రాష్ట్ర కార్యదర్శి ఎం.హరికృష్ణ, జెవివి



ట్యూషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎంఇఒ

మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.సుధాకర్, డి.సుదర్శన్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కడిమి పాపారావు, యూటీఎఫ్ సీనియర్ నాయకులు పి.శీనయ్య, ప్రజాసంఘాల నాయకులు ఎం.నాగేంద్రప్రసాద్, ఎ.రవి బి.వెంకటేశ్వరరావు, ఎం.చింతయ్య, సిహెచ్.సత్యనా రాయణ, కె.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు టీకాలు

**ప్రజాశక్తి-తిరువూరు**

తిరువూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ క్లినిక్ పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం చిన్నారులకు వ్యాధిని రోధక టీకాలు వేశారు. 0-5 సంవత్సరాల్లోపు పిల్లలకు వైద్యారోగ్య సిబ్బంది కోరింత దగ్గు, పచ్చ కామెర్లు, దను ర్వాతం, కంఠసర్పి తదితర వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యగా టీకాలు వేశారు. సచివాలయం ఆరోగ్య కార్యదర్శులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై చంటిబిడ్డ తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు వైఎస్సార్

### వర్ధంతిలో వక్తలు





**ప్రజాశక్తి-విజయవాడ:** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14 వర్ధంతి కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక పోలీసు కంట్రోల్ రూమ్ ఎదురుగా ఉన్న డాక్టర్ వైఎస్‌ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజ, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్పొరేషన్ల చైర్మన్లు అసిఫ్, అడపా శేషు, బండి నాగేంద్ర పుణ్యశీల, మనోజ్ కొఠారి, తొలేటి శ్రీకాంత్, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు గౌస్ మొహిద్దిన్ పాల్గొన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మల్లాది బడ్డీకొట్లు , తోపుడు బండ్లు, పండ్లను పంపిణీ చేశారు. కృష్ణలంక 22వ డివిజన్‌లోని మలేరియా హాస్పిటల్ సెంటర్‌లో డాక్టర్ వైఎస్‌ఆర్ విగ్రహానికి డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెండు వేల మంది పేదలకు అన్నదానం నిర్వహించారు. పడవలరేవు సెంటర్‌లో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చల్లారావు ఆధ్వర్యంలో 300 మందికి చీరలు పంపిణీ చేశారు. 25వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ బంకా శకుంతల, బంకా భాస్కర్ పండ్లు పంపిణీ చేశారు. డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి వైఎస్‌ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడిగా మాజీ సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచిపోతారని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం భవానీపురంలోని ఎన్టీఆర్ జిల్లా వైసిపి కార్యాలయం వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్ పాల్గొని వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 44వ డివిజన్ లేబర్ కాలనీలో కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మైలవరపు దుర్గారావు, వీరంకి సత్యనారాయణ ,పెద్ది రాజారావు పాల్గొన్నారు. 40వ డివిజన్ బ్యాంకు సెంటర్‌లో కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి మిత్రబందం ఆధ్వర్యంలో ఐదు వేల మందికి అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలంపల్లి, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురీ లావణ్య ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పేదలకు, పెన్షన్‌దారులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరపు కృష్ణ, దుర్భేసుల హుస్సేన్, ముత్తా వాసు, బి.కోటేశ్వరరావు, బోర మల్లేశ్వరరెడ్డి, ముత్యాల రాంబాబు, గురవయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** స్థానిక అనిమిరెడ్డి కాంప్లెక్స్ వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ మంజు భార్గవి, మండల టౌన్ పార్టీ అధ్యక్షులు గర్నెపూడి వెంకటరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలో విలియంపేట, బలుసుపాడు రోడ్డు, బస్టాండ్ సెంటర్, కోదాడ రోడ్డు, విజయవాడ రోడ్డుల్లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని మల్కాపురం, గండ్రాయి, షేర్ మహమ్మద్‌పేట, రామచంద్రునిపేట, అనుమంచిపల్లి, బలుసుపాడు, చిల్లకల్లు, గౌరవరం, పోచంపల్లి, ముక్త్యాల, బూదవాడ గ్రామాల్లో వైఎస్సార్‌కు నివాళులర్పించారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** వత్సవాయిలో ఎంపీపీ కొలుసు రమాదేవి, జడ్పిటిసి యేసుపోగు దేవమని రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పోలంపల్లిలో గ్రామ సర్పంచి మాడుగుల లాజర్, పెంటలవారిగూడెంలో వడ్డే పర్వయ్య, వత్సవాయిలో భూక్య సీతమ్మ, కన్నె వీడులో సేవా దర్గారాణి, సింగవరంలో ప్రశాంతి, మక్కపేటలో గుడేటి సారమ్మ, చిన్న మోదుగుపల్లిలో నేలవల్లి వెంకటప్పయ్య, మంగోల్లులో నరసింహారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** పాత సినిమా హాల్ సెంటర్, తుఫాన్ కాలనీలో, వడ్డెర కాలనీ, చెరువు కట్ట బజార్, గ్రామ పంచాయతీ కార్యాలయం పలు సెంటర్లో వైఎస్సార్‌కు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవికుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గాంధీ, జెడ్పీటీసీ నాగమణి, తిరుపతమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ చెన్న కేశవరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** స్థానిక నెహ్రూ సెంటర్‌లోని వైయస్ విగ్రహానికి నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, నాయకులు నంబురు పెదబాబు, సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు పాల్గొన్నారు. మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో మాజీ సర్పంచ్ గుదే రంగారావు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కీసర గ్రామంలో వైయస్ విగ్రహానికి బిసి నాయకులు పరిటాల రాము, సర్పంచ్ పేరం నర్సమ్మ పూల మాలలు వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ డేకేర్ సెంటర్ వైసిపి మండల అధ్యక్షుడు పాలంకి మోహన మురళిరెడ్డి అన్నదానం చేశారు. మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు**: ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తిరువూరులోని తన కార్యాలయంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం నర్సిరెడ్డి, ఎంపీపీ గద్దల భారతి, నగర పంచాయతీ చైర్పర్సన్ గతం కస్తూరిబాయి, జడ్పిటిసి యర్రమల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** కొండపల్లి కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొర్రా కిరణ్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి పోతురాజు ఏసుదాస్, అక్కల ప్రసాద్, రాగాల రాము పాల్గొన్నారు. కిలేశపురం గ్రామంలో ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జూపూడి గ్రామ సర్పంచ్ కాకి దేవమాత, గరికిపాటి శ్రీదేవి, నిడుముక్కుల శివశంకర్ పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి, విష్ణు



చీరలు, పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ లావణ్య

